# గోనుపాడులో ఘనంగా అంబేద్కర్ జయంతి



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ శిల్పి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని గోనుపాడు గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జి. రాములమ్మ, ఉపసర్పంచ్ కుర్వ సత్యమ్మ రాముడు పంచాయతీ కార్యదర్శి గ్రామ పోలీస్ అధికారి బి. రఘునాథ్ రెడ్డి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని ప్రతిజ్ఞ చేశారు. జయంతి సందర్భంగా గ్రామంలోని చలివేంద్రం వద్ద ఉపసర్పంచ్ సత్యమ్మ రాముడు మజ్జిగను ఏర్పాటు చేసి ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి శ్రీనివాస్ గౌడ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీ మల్లు రవికి సత్కారం



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోభారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో పలు ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నాగర్క ర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి జిల్లాకు విచ్చేశారు ఆయనకు గట్టు మాజీ సర్పంచ్ యు. ధనలక్ష్మి, రిటైర్డ్ ఎంఈఓ యు. సత్యనారాయణలు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరిం చారు ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని పేర్కొన్నారు సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం స్థాపనలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపుని చ్చారు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అంబే ద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమా లు నిర్వహించి ఆయన సేవలను స్మరించు కున్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



జహీరాబాద్..ఏప్రిల్14(వుదయం) భారతరాజ్యాంగ నిర్మాత డా??బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జహీరాబాద్ పట్టణశీ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,సామాజిక సంస్కర్తగా దళితులు,మహిళలు,కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,విద్య సంఘటిత శక్తి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యునూస్,సిడిసి చైర్మన్ ముబీన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,కౌన్సిలర్లు జమిలోద్దిన్,జాఫర్,అక్రం,జహంగీర్,అతిక్ అక్కాని,నిజాం,మాజీ వైస్ యం.పి.పి రాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అక్తర్ గోరి,ప్రతాప్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, గోపాల్,ఇమామ్ పటేల్,బర్కత్,రాములు,పాండు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డి పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సిద్దిపేట బ్యూరో, ఏప్రిల్ 14 (వుదయం ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ముత్యాలు గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు అంబేద్కర్ అందరి వాడని కొనియాడుతూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెజాల వెంకటేశం, హన్మంత రెడ్డి, కిషన్, జగన్, యాదగిరి, భూపాల్, కిష్టయ్య, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పటాన్చెరు (వుదయం) దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని.. మంగళవారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీ రాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




మరికల్ ఏప్రిల్ 14 ( వుదయం ప్రతినిధి) మరికల్ ధన్వాడ మండల కేంద్రాలలో మరియు వివిధ గ్రామాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు మరియు వివిధ గ్రామాలలో అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గండిరాజు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించినదని భారతదేశానికి ఎనలేని సేవలు చేశారని మరియు అంటరానితనం కులమత బేధాలు లేకుండా మానవులంతా సమానమని ప్రపంచానికే వెలిగెత్తి చాటారు ఆయన రాసిన రాజ్యాంగం ఇప్పటికి మన భారతదేశంలో అమలవుతుందని ఆ రాజ్యాంగం ప్రకారమే మన ప్రభుత్వాలు నడుచుకుంటూ ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మరికల్ సర్పంచ్ గోప చెన్నయ్య మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ మాజీ ఎంపిటిసి సీమ గోపాల్ కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఈరన్న హరీష్ కుమార్ అనిల్ కుమార్ భీమన్న రాజు రామస్వామి బాల్ రాజు తో పాటు వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ సంఘాల నాయకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలే సమానత్వ సమాజానికి దారి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి వుదయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేట, సంగారెడ్డి ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం రాజకీయపరంగా, సామాజికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన రూపొందించిన రాజ్యాంగం దేశంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి పునాది అని పేర్కొన్నారు. తాడిత, పీడిత, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కూడా అదే స్ఫూర్తి కారణమని చెబుతూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు హయాంలో అంబేద్కర్‌కు అపార గౌరవం తెలుపుతూ 125 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించడం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు గుప్పిస్తూ, అంబేద్కర్ విగ్రహానికి తగిన గౌరవం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇది ప్రజల భావాలను దెబ్బతీసే అంశమని పేర్కొన్నారు. దళిత బంధు పథకం అమలుపై స్పందిస్తూ, గత ప్రభుత్వం పది లక్షల రూపాయల సహాయం అందించగా, ప్రస్తుత ప్రభుత్వం 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంకా అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చివరిగా, అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కాకర్ల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నారాయణపేట ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) కాకర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్ చలివేంద్రాన్ని మంగళవారం పాత బస్టాండ్ దగ్గర ప్రారంభించారు.అఖిల బారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, కాకర్ల సురేష్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ఆమె ప్రారంబించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు గత 18సంవత్సరాలనుండి చలివెంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చడంతో కాకర్ల భీమయ్య సేవలు అభినంద నీయం అని సమాజంలో మనిషిగా జన్మించినందుకు సాటి మానవులకు తనవంతుగా సేవా చేసినప్పుడే పేరు ప్రఖ్యాతలతో పాటు గుర్తింపు లభిస్తుందని అన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు కాకర్ల భీమయ్య స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాగు రావ్ నామజీ ,మున్సిపల్ వైస్ చే ర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి ,కౌన్స్ లర్ కాకర్ల నారాయణమ్మ,గందే చంద్రకాంత్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, ఉట్కూరు మాజీ సర్పంచ్ బాస్కర్ ,మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మోసట్ జ్యోతి రాజు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు... నారాయణపేట జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి మందిరంలో జన్మదిన వేడుకలను భక్తులు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక సత్యనారాయణ స్వామి మందిరం పక్కన ఉన్న అయ్యప్ప స్వామి మందిరంలో ఈ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కాగా తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య ,జంగిటి వెంకటేష్, తిరుపతి మేస్త్రి, బాబు మేస్త్రి ,యాదగిరి అంజి ,జుట్టు శంకర్, అప్పి స్వామి తోపాటు , గురు స్వాములు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన గద్వాల్ పోలీస్




గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం గౌరవభావంతో, ప్రేరణాత్మకంగా సాగింది. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు కేవలం చరిత్రలో నిలిచిపోలేదు, ప్రతి ప్రభుత్వ వ్యవస్థకు, ప్రతి అధికారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. సమాన హక్కులు, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలు పోలీస్ శాఖ పనితీరులో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించడం, బలహీన వర్గాలకు రక్షణ కల్పించడం ద్వారా అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో నిలబెట్టడం నిజమైన నివాళి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేడుక ఒక నివాళి కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వర్తించాలనే సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిగా, రాజ్యాంగ విలువలు మార్గదర్శకంగా పోలీస్ శాఖ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని ఈ కార్యక్రమం ఘనంగా ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో గద్వాల డిఎస్పీ వై. మొగిలయ్య , సి.సి.ఎస్. సిఐ రవి, ఎస్ఐలు, ఆర్ఐలు నరేష్, హరీఫ్, వెంకట్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అధికారులు తెలిపారు.

# అగ్నిమాపక సేవల వారోత్సవం ప్రారంభం

## అగ్ని భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు కీలకం



సంగారెడ్డి, ఏప్రిల్ 14:--వుదయం జిల్లా ప్రతినిది. అగ్నిమాపక సేవల వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అగ్ని భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం జరిగిన వారోత్సవ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పలు ప్రదేశాల్లో మాక్ డ్రిల్లులు, అవగాహన ర్యాలీలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

1944 సంవత్సరంలో బాంబే నగరంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో వీరమరణం పొందిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు “అగ్నిమాపక సేవల వారోత్సవం”ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాళ్లు, సినిమా థియేటర్లు, మాల్స్ మరియు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో మాక్ డ్రిల్లులు చేపట్టనున్నట్లు తెలిపారు. మాక్ డ్రిల్లులు నిర్వహించే ప్రదేశాల్లో పాంప్లెట్లు, బ్రోచర్లు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తారని, గృహాలు, కార్యాలయాల్లో తీసుకోవాల్సిన అగ్ని భద్రతా చర్యలపై శిక్షణ కార్యక్రమాలు, అగ్ని ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈరోజు(మంగళవారం) జరిగిన ప్రారంభ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చేరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అగ్నిమాపక సేవల వారోత్సవాల పాంప్లెట్లు, పోస్టర్లను ఆవిష్కరించి వారోత్సవాన్ని ప్రారంభించారు.

గత సంవత్సరం (2025)లో సంగారెడ్డి జిల్లాలో మొత్తం 576 అగ్ని ప్రమాదాలు సంభవించగా, అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించి వాటిని అదుపులోకి తెచ్చారని ఆయన తెలిపారు. ఈ ప్రమాదాలలో సుమారు రూ. 5.08 కోట్ల ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, సుమారు రూ. 5.09 కోట్ల విలువైన ఆస్తిని రక్షించడంతో పాటు 63 మంది ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని , అలాగే ప్రమాద ప్రాంతానికి అనవసరంగా చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ వారోత్సవాన్ని విజయవంతం చేయడానికి జిల్లా ప్రజలందరూ సహకరించవలసిందిగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు కోరారు.

# బిజవారం గ్రామంలో ఉచిత టీకాల కార్యక్రమం



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మల్దకల్ మండలంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం నాడు మల్దకల్ మండలం నందు బిజవారం గ్రామంలో ఉచిత గాలికూంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది. పశు వైద్య అధికారి డా! ఉష మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి అపుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుం ది.కాబట్టి గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించు కోవాలని రైతులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 32 గో జాతి పశువులకు మరియు 43 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ పశు పోషకులు,పశు వైద్య సిబ్బంది మధు గోపాలమిత్ర ఆంజనేయులు దేవరాజ్ పశుపోషకులు ప్రకాష్, సత్య రెడ్డి పాల్గొనటం జరిగింది..

# కూరగాయాలతో అంబేద్కర్ చిత్రబొమ్మ



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామానికి చెందిన కంగలి వెంకటేష్ అను చిత్రకళ ఉపాధ్యాయుడు ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు )అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రత్యేక ఆకర్షణగా తనదైన శైలిలో అంబేద్కర్ చిత్రాలను నిర్మిస్తున్నాడు. అందులో భాగంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా కూరగాయలతో అంబేద్కర్ చిత్రాన్ని నిర్మించాడు.తనలోని కళారంగాన్ని చాటుకుంటూ తనకున్న ప్రత్యేకతను వెంకటేష్ ప్రతిభను చూసి గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు అభినందించారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు స్వేచ్ఛ గౌరవం
- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) సామాజిక వివక్షను జయించి అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు భారతీయ సమాజంలో కూడా దళితులు పేదలు మహిళల కు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి గా అభివర్ణించారు.

భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం స్వాతంత్ర్యం విద్య శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని ఆయన భావాలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయిని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈ యొక్క డిఎస్పి వెంకటరమణ ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ సైదులు ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావు కు ఎల్లమ్మ బోనాల పండుగ ఆహ్వాన పత్రిక అందజేత...



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ నక్కలగుట్ట ప్రాంతంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో తేదీ 22 4 2026 నుండి తేదీ 29 4 20026 వరకు బోనాల పండుగ జాతర మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమ వేడుకల్లో పాల్గొన వలసిందిగా కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు ఆహ్వాన పత్రికను అందజేసిన కౌంటిన్య గౌడ సంఘం నేతలు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు పలువురు పోస్టర్లు కౌంటిన్యా గౌడ సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ప్రాంతాలపై (బ్లాక్ స్పాట్ల) ప్రత్యేక నిఘా

- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు...
- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- అంబేద్కర్ జయంతి వేడుకలతో పాటు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు జిల్లా వ్యాప్తంగా నిర్వహణ...



జగిత్యాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు ఈ నేపథ్యంలో మంగళవారం (ఏప్రిల్ 14) జిల్లా వ్యాప్తంగా రెండో రోజు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అంబేద్కర్ విగ్రహాల సమీపంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న బ్లాక్ స్పాట్లు అక్సిడెంట్ ప్రోన్ ప్రాంతాలను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ డీఎస్పీలు సంబంధిత సీఐలు ఎస్ఐ లు ప్రత్యక్షంగా పరిశీలించి ఆయా ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిపాలన ఆర్ అండ్ బి ఎన్ హెచ్ ఎ ఐ ట్రాన్స్‌పోర్ట్ మున్సిపల్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది అదేవిధంగా జీబ్రా క్రాసింగ్స్ మరమ్మత్తు రోడ్డు లైన్ మార్కింగ్స్ రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు రోడ్డు ఇరువైపులా ఉన్న మొక్కల తొలగింపు వంటి చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం భావనతో పని చేస్తూ ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అక్కడ తక్షణ నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడి బాధ్యత అని ట్రాఫిక్ నియమాలను పాటించడం హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం అధిక వేగం మద్యం సేవించి వాహనం నడపడం చేయకూడదన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు ప్రజాప్రతినిధులు విద్యార్థులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రత పట్ల తమ బాధ్యతను ప్రతిజ్ఞ ద్వారా వ్యక్తపరిచారని తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...



జగిత్యాల ఎప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ టీభీసీ జేపిసి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆ సంఘాల అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు మంగళవారం సీనియర్ సిటిజన్ కార్యాలయంలో అంబేద్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులర్పించి అనంతరం 12 మంది నిరుపేదలకు గొడుగులు పాదరక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల హక్కులకు భంగం కలుగకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలా ఉన్నదన్నారు అంబేద్కర్ ఫోటో భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని అన్ని పార్టీలు రాజకీయాలకతీతంగా కేంద్రం పై ఒత్తిడి తేవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వం కు పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ టీభీసీ జేఏసీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి హన్మంత్ రెడ్డి ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ మైనారిటీ నేత ఎండి యాకూబ్ టీభీసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్ జిల్లా రైతు జేఏసీ అధ్యక్షులు పుప్పాల కిషోర్ కుమార్ జగిత్యాల డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగరావు జిల్లా యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు పంబాల రాంకుమార్ మహిళా జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ కరుణ తదితరులు పాల్గొన్నారు

# అయిజ మండల కేంద్రం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఐజ పట్టణంలోని ఎస్సీ కాలనీ నుండి భారీ ర్యాలీగా ప్రజలు బయలుదేరారు. ఈ ర్యాలీ సంత బజారు, పాత పోలీస్ స్టేషన్, పాత బస్టాండ్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు కొనసాగి అంబేద్కర్ సర్కిల్ వద్ద ముగిసింది. ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, విద్యావంతులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

# నిజామాబాద్ హైవేపై వంతెన నిర్మాణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక చర్యలు...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో నిజామాబాద్ హైవేపై మంచినీళ్ల బావి వద్ద వంతెన నిర్మాణ పనులు జరుగుతున నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు పనుల సమయంలో వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ సజావుగా నడిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

వంతెన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ముఖ్య రహదారిపై ఉండటంతో రోజువారీ వాహన రాకపోకలు అధికంగా ఉంటాయి కావున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ వారు తెలిపిన ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు వాహన దారులు అనుసరించి పోలీసులకు సహకరించాలని ఎస్పీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో తాత్కాలిక మార్పులు ఉండటంతో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు బ్యారికేడ్లు రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు.

# మల్లన్న స్వామి జాతర మహోత్సవం...

- మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి మల్లన్న జాతర మహోత్సవం మంగళవారం నిర్వహించారు ఇట్టి జాతర మహోత్సవంలో పాల్గొని మల్లన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ మల్లన్న స్వామి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నత్తి రాము ఎదులాపురం రమేష్ నరసయ్య గంగారెడ్డి గాజుల గంగాధర్ మద్దెల స్వామి కుంచపు రాములు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ కు ఎల్లమ్మ బోనాల పండుగ ఆహ్వాన పత్రిక అందజేత...



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ నక్కలగుట్ట ప్రాంతంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో తేదీ 22 4 2026 నుండి తేదీ 29 4 20026 వరకు బోనాల పండుగ జాతర మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమం వేడుకల్లో పాల్గొన వలసిందిగా కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతా గంగాధర్ లకు ఆహ్వాన పత్రికను అందజేసిన కౌంటిన్య గౌడ సంఘం నేతలు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు కౌంటిన్యా గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

- సర్పంచ్ సరికెల్ల నతిక నరేష్



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ సరికెల్ల నతిక నరేష్ ల ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలకు ఇబ్బంది కాకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికల్ల లతిక నరేష్ లతోపాటు గ్రామ సెక్రటరీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వేతనం ఇవ్వాలంటూ కళాశాల ముందు లెక్చరర్ ధర్నా...



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల రష్మీదర్ తేజ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు వేతనం ఇవ్వాలంటూ కళాశాల ముందు ధర్నా చేపట్టారు గత మూడు నెలలుగా నెలకు 22 వేల వేతన ఒప్పందంతో పని చేసినా పూర్తి జీతం చెల్లించలేదని ఆయన ఆరోపించారు మూడు నెలల మొత్తం జీతం 66 వేల రూపాయలు కేవలం 30 వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని తెలిపారు మిగిలిన జీతం ఇవ్వాలని ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ ను కోరగా వారి నుండి బెదిరింపులు ఎదురయ్యాయని వాపోయారు ఈ నేపథ్యంలో తప్పని సరి పరిస్థితులలో ఈ ధర్నా చేపడుతున్నానని వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తనకు రావాల్సిన పూర్తి జీతం వెంటనే ఇప్పించి న్యాయం చేయాలని లెక్చరర్ నాగరాజు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని ఐజా పట్టణ, మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో అగ్రకులాల వారికి మాత్రమే అక్షర జ్ఞానం ఉన్న కాలంలో కులాలకు అన్ని వర్గాలకు ముఖ్యంగా మహిళలకు అక్షర జ్ఞానం లేని కాలంలో అక్షరాన్ని నేర్పించి సమాజంలో మార్పు కోరుకు పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, మహనీయుడు, భారతీయ రాజకీయవేత, సంఘసంస్కర్త అయిన బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన జన్మదినం ఈరోజు 14 న ఘనంగా నిర్వహించి పూలమాలలతో సత్కరించి స్వీట్లు పంచుకున్నారు. అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న జన్మించాడు. అతని జన్మదినాన్ని భారతదేశంలో కొందరు సమానత్వ దినోత్సవంగా కూడా పిలుస్తారు. అలాగే బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి ఆశాకిరణం అని కూడా అంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సంకాపురం రాముడు, కౌన్సిలర్స్ ఎస్ మద్దిలేటి, మైనర్ బాబు, సులోచనమ్మ రవీందర్, మహబూబ్ పాషా ,చిన్ని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతికి దొరికిన ఆణిముత్యం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్...

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) దేశానికి దొరికిన రత్నం మన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలతో పాటు కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన కొత్తలో దేశ పరిపాలన ఏ విధంగా ఉండాలి దేశంలో ఉన్న ప్రజలందరి కోసం ఐక్యమత్యంతో దేశాభివృద్ధి కొరకు ప్రజల అభివృద్ధి కొరకు పరిపాలన ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలని అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించే విధంగా డాక్టర్ బాబా సాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రచించారని భారత రాజ్యాంగం మించిన రాజ్యాంగం ప్రపంచంలోనే లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఈ సందర్భంగా ఈ రాజ్యాంగ రచన కు కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్ ను మనందరం స్మరించుకోవాలన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి పట్టణాల మున్సిపల్ చైర్ పర్సన్ చైర్మన్ లతోపాటు చైర్మన్లు మున్సిపల్ కమిషనర్లు పలువురు అధికారులు అనధికారులు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ నాయకులు బలిజ రాజారెడ్డి నత్తి రాము కాంగ్రెస్ గంగారెడ్డి ఎదలాపురం రమేష్ మద్దెలస్వామి కుంచపు రాములు చిట్యాల నర్సయ్య కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విత్తనాలు నాగరాజు అరెస్ట్...



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) గత కొంతకాలంగా కోరుట్ల పట్టణంలో వ్యాపారస్తులను చంపుతానని బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విత్తనాల నాగరాజు అనే రౌడీషీటర్ ని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డిఎస్పి ఏ రాములు ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల పట్టణంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని గతంలో కూడా విత్తనాల నాగరాజు పై రెండు మర్డర్ కేసులు ఎక్స్టార్షన్ కేసులు నమోదు అయి ఉన్నాయని అలాగే ఇతనిపై గతంలో పీడీ యాక్ట్ కూడా నమోదు చేసి జైలుకు పంపించడం అయిందని మంగళవారం అరెస్టు చేసిన కేసులో విత్తనాల నాగరాజు తో పాటు మరో నిందితుడు కూడా ఉన్నట్లు ఆ దర్యాప్తులో తెలిసింది ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని తొందర్లోనే అతన్ని కూడా పట్టుకుని అరెస్టు చేస్తామని వీరిద్దరే కాకుండా ఇంకా ఎవరైనా ఉంటే వారిని కూడా రిమాండ్ చేస్తామని ఈ కేసుని చాలా మైనట్టుగా దర్యాప్తు చేస్తున్నామని అదేవిధంగా విత్తనాల నాగరాజు అనే రౌడీషీటర్ తో కానీ ఇతర సహచరులతో కానీ ఎవరైనా సంబంధాలు కలిగి ఉండి వారితో తిరిగిన ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిగా పెట్టి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబడునని అలాగే ఎవరైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడి బలవంతపు వసూలు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడునని ముఖ్యంగా కోరుట్ల పట్టణ పరిసర గ్రామ ప్రజలందరికి పోలీసులు విన్నపం ఎవరు కూడా ఇలాంటి భయాలకు ఆందోళనకు గురి కావలసిన పనిలేదని మిమ్మల్ని ఎవరైనా భయభ్రాంతులకు గురిచేసిన బెదిరించిన నిర్భయంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వవచ్చునని అదేవిధంగా మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ బాబు తెలిపారు.

ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ బాబు తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పాల్గొన్నారు

# డాక్టర్ అంబేడ్కర్ 135 వ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా గద్వాల జిల్లా గంజిపేట నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి 135 జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ 1891ఏప్రిల్ 14వ తేదీన మౌ సెంట్రల్ ప్రావిన్సులో (ఉమ్మడి మహారాష్ట్రలో) జన్మించినారు. బ్రిటిష్ ఇండియా ఆయన అసలు పేరు (భీం రావ్ రాంజీ అంబేడ్కర్ డా.బాబసాహెబ్ అంబేడ్కర్ పిలుచుకుంటాం) ఒక ప్రముఖ భారతీయన్యాయవాదిగా, రాజ్యాంగ భారత రాజ్యాంగ రచనకర్తగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా భారతదేశం యొక్క మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా, బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి అయినా భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేడ్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సమానత్వమే ధ్యేయంగా అంబేడ్కర్ చూపిన మార్గం ఆదర్శప్రాయమని తెలిపారు. మన రాజ్యాంగం సృష్టికర్త అయన దేశానికీ చేసిన సేవలను కొనియాడారు ప్రతి ఒక్కరు అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. గ్రామ గ్రామాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఒక పండగ వాతావరణం నెలకొల్పడం జరిగిందని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతి నిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేజీల పైన ప్రసంగాలేనా ఆచరణలో అమలు చేయరా

**- ఎమ్మెల్యే సంజయ్ తీరుపై మండిపడ్డ జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోరుట్ల కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని బాబాసాహెబ్ అంబేద్కర్ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు కానీ ఇటీవల ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా ప్రభుత్వాన్ని ఒప్పించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది ఇందులో భాగంగా ఇటీవల మల్లాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు వెళ్లగా స్థానిక మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దళిత మహిళ కావడంతో ఆమెకు కనీసం సమాచారం ఇవ్వకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు ఇది నిజంగా భారత రాజ్యాంగానికి విరుద్ధం కాదా కేవలం స్టేజీల పైన మాట్లాడడం కాదని ఆచరణలు కూడా అమలు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కి జువ్వాడి కృష్ణారావు సూచించారు అలాగే మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ను ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన తహసిల్దారును అవమానించడం చాలా బాధాకరమన్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్ మీ పద్ధతి మార్చుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారని జువ్వాడి కృష్ణారావు అన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

**- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**
**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ల అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనుప్ రావు లు విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు అలాగే మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి విచ్చేస్తున్న ప్రజలను కింద కూర్చోబెట్టి మాట్లాడుతున్నాడని సంబోధించడం అలాగే ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన తహసిల్దార్ కృష్ణ చైతన్య కార్యక్రమానికి కాస్త ఆలస్యంగా రావడంతో అంబేద్కర్ సంఘాల నేతలు ఆయనను స్టేజ్ పైకి ఆహ్వానిస్తుండగా ఎమ్మెల్యే ఆలస్యంగా రావడం తప్పని ఆయన అక్కడే నిలబడాలని సంబోధించడం జరిగింది ఈ తతంగం అంతా చూస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు చూస్తూ ఉండిపోయారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి గొప్పదని సమానత్వం స్వేచ్ఛ విలువలు రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు అందించారని తెలిపారు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎనలేని కృషి చేశారని సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సూచించారు యువత విద్యను సాధనంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు సామాజిక న్యాయం సాధించడంలో ప్రతిపరుడు కీలకపాత్ర పోషించాలని తెలిపారు రాజ్యాంగం ద్వారా నేర్పడిన ప్రభుత్వ పథకాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కృషి చేస్తామన్నారు ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను వినియోగించుకోని వ్యక్తిగతంగా ఎదగాలన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు ఇల్లు లేని వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవమానించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు రాజ్యాంగం గురించి మాట్లాడడమే కాదా అధికారులను గౌరవించడం కూడా నేర్చుకోవాలని హితవు పలికారు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన తహసిల్దార్ ను అలా ఎండలో నిలబడాలని మాట్లాడడం ఎంతవరకు సమంజసం అన్నారు అధికారులను ఎలా గౌరవించాలో కూడా తెలియని వ్యక్తులు నేటి సమాజంలో ఉండడం చాలా బాధాకరం అన్నారు ఇప్పటికైనా అధికారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కమిషనర్ రవీందర్ తహసిల్దార్ కృష్ణ చైతన్య పలువురు కౌన్సిలర్లు వివిధ హోదాల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ యువజన సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు దూరదృష్టికి నిదర్శనం



**- బంజేరుపల్లి లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ**
**- అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతిక్కోరు ఆచరించాలి**
**- వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా దేశం, అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు**
**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

**నారాయణరావుపేట, ఏప్రిల్ 14 (వుదయం)**

అంబేద్కర్ ఆలోచనలు దూరదృష్టికి నిదర్శనమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రజలందరికీ అంబేద్కర్ 135వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ తన విద్యను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా దేశం, అణగారిన వర్గాల అభ్యున్నతికి వినియోగించిన మహనీయుడని కొనియాడారు. దేశ విదేశాల్లో చదువుకుని ప్రపంచాన్ని అర్థం చేసుకుని భారత రాజ్యాంగాన్ని అద్భుతంగా రచించారని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో బోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. అన్యాయాలు, అక్రమాలపై ప్రజలు గొంతు విప్పాలని, పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ సాధనలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని, కొత్త రాష్ట్రాల ఏర్పాటు విషయంలో అంబేద్కర్ చూపిన దూరదృష్టి స్పష్టమవుతుందని తెలిపారు. అలాగే నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్య ద్వారా ఎదగాలని సూచించారు.పిల్లలను బాగా చదివించాలనీ, విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ సమాన హక్కులు మాటల్లో కాకుండా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు, యువజన సంఘాల నాయకులు, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**
**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' లో భాగంగా ప్రజలకు రహదారి భద్రత పై అవగాహన కల్పించాలి**
**ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి, ప్రమాదాలను నివారించాలి**
**ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది,**
ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)**



డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు

ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగ నియంత్రణ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....., ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలని, బడుగు బలహీన వర్గాల పేద పిల్లలు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు. బి.ఆర్ అంబేడ్కర్ మహనీయుడనీ, వంద సంవత్సరాల క్రితమే భారత దేశం ఎలా ఉండాలి, చట్టాలు ఏ విధంగా ఉండాలి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల నెలకొల్పి బడుగు బలహీన వర్గాలు, అన్ని కులాల పిల్లలు అందరూ ఒకే దగ్గర ఉండి చదువుకునేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి విద్యను అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మిన సిద్ధాంతం అంబేద్కర్ జని అదే సిద్ధాంతాన్ని నేడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా పలువు కుల సంఘ నాయకులు, వక్తలు మాట్లాడుతూ...., డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి ,

కోళ్ల శివ, వార్డెన్ చెన్నయ్య, జెట్టి ధర్మరాజు, గుట్ట విజయ్, ఎగిరిపల్లి కాశన్న, అంతటికాశన్న, కొత్తపల్లి శివప్రసాద్, ప్రభాకర్, జానయ్య, కొత్త శ్రీనివాసులు, రమేష్ బహుదూర్, జెట్టి వెంకటేష్, డా. రమేష్ చంద్ర,గుంపల్లి అశోక్, జయశంకర్, చంటి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అంబేడ్కర్ జయంతి వేళ 'అరైవ్ అలైవ్': రోడ్డు

**భద్రతపై గజ్వేల్ పోలీసుల నగర సంకల్పం**
**ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదు**
**.. ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలి: సి.ఐలు మురళి, రవికుమార్**
**గజ్వేల్, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని గజ్వేల్ పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద పోలీసులు అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సును అత్యంత ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ప్రజలకు అంబేడ్కర్ ఆశయాలతో పాటు, ప్రాణ రక్షణకు సంబంధించిన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత అన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సి.ఐ ఎం. మురళి మాట్లాడుతూ.. వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణ రక్షణ కోసమని గుర్తు చేశారు. టౌన్ సి.ఐ ఏ. రవికుమార్ మాట్లాడుతూ.. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల జరిగే ఘోర ప్రమాదాల గురించి వివరించారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి అమూల్యమైన ప్రాణాలను బలి తీసుకోవద్దని, కుటుంబ సభ్యుల భవిష్యత్తును ఆలోచించాలని కోరారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు క్రమశిక్షణ పాటించడం పౌర బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. ఈ సదస్సులో గజ్వేల్ పట్టణ కౌన్సిలర్లు, ఆటో మరియు టాక్సీ డ్రైవర్ల సంఘం ప్రతినిధులు, అంబేడ్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం, అందరూ కలిసి రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# అంబేద్కర్ చూపిన బాటలో బహుజనులందరూ నడవాలి

**మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి**
**మునిగడప లో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు**
**సిద్దిపేట/జగదేవపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)**

ప్రపంచ మేధావి, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మునిగడప గ్రామంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రధాన వీధుల గుండా 'జై భీమ్' నినాదాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ "అంబేద్కర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక చరిత్ర. బానిసత్వపు సంకెళ్లను తెంచి కోట్లాది మంది బతుకుల్లో వెలుగులు నింపిన మహాశక్తి. 'విద్య అనేది సింహం పాలు లాంటిది' అని చెప్పి మమ్మల్ని చదువుకోమని ఆదేశించిన తండ్రి" అని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలు ఇంటి నుండే మొదలు కావాలి. నేడు నా కుటుంబ సభ్యులతో మరాఠీ బాలమణి, అంజలి, అర్జున్ సాహూ మహారాజ్, మరాఠీ ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడికి వచ్చింది అందుకే. మన పిల్లలకు మొదట మనమే అంబేద్కర్ గురించి చెప్పాలి. ఆయన రాసిన పుస్తకాలు మన ఇంట్లో ఉండాలి. అణగారిన వర్గాల గొంతుకను వినిపించడానికే మాదిగ జర్నలిస్ట్ ఫోరం పుట్టింది. అంబేద్కర్ ఇచ్చిన కలాన్ని ఆయుధంగా మార్చి అసమానతలపై పోరాడటమే మా లక్ష్యం అన్నారు. ఈ దేశానికి దిక్సూచి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ నిలబడాలి. విగ్రహానికి దండ వేస్తే సరిపోదు, ఆయన ఆశయాలను ఒంటబట్టించుకోవాలి కొనియాడారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని అంబేద్కర్‌కు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచ్చపతి బాలయ్య, ఉప సర్పంచ్ మామిండ్ల కిషన్, వార్డు సభ్యులు మరాఠీ బాలస్వామి, గుర్రం శ్రీధర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు ముచ్చపతి సింహం, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, పబ్బ హరి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుర్రం సుధాకర్, బి ఎన్ కే ఎస్ జిల్లా అధ్యక్షులు నర్రా బిక్షపతి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్, సామాజిక కార్యకర్త అడ్వకేట్ తలారి దుర్గయ్య, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు కురాడపు భాస్కర్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి బాబు, అంబేద్కర్ సంఘం నాయకులు తుప్ప శివ్వులు, మరాఠీ మల్లయ్య, బొందుగుల బాల నర్సయ్య, బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు తుప్ప నాగరాజు, నాయకులు తుప్ప నాగరాజు, బొమ్మల కిరణ్,
బొమ్మల డిజె టోనీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**లక్షెట్టిపేట్, (వుదయం ప్రతినిధి):**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేద్కర్ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని లక్షెట్టిపేట్, హాజీపూర్, దండపల్లి జేఏసీ కన్వీనర్ చుంచు రాజ్ కిరణ్ అన్నారు.మంగళవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించకుంటే రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకు అందేవి కావని గుర్తుచేశారు.ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**జన్నారం, వుదయం విలేకరి)**

ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జన్నారం ఎస్సై జి.ఉదయ్ కిరణ్ అన్నారు.మంగళవారం రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ జి.ఉదయ్ కిరణ్, పోలీస్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ..డాక్టర్ బాబా సాహెబ్ భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్త,సమానత్వం, సామాజిక న్యాయం మరియు మానవ హక్కుల కోసం అపార కృషి చేసారన్నారు.అలాగే భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి ఆయన చేసిన మహోన్నత సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఉమేష్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మపురిలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం




**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):**

పౌరులు రోడ్డు రవాణా నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా ధర్మపురి పట్టణంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, పట్టణంలోని జాతీయ రహదారి 63 పై గల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సై జి. మహేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భం గా ఎస్ఐ మాట్లాడుతూ వాహన దారులు పాటించాల్సిన కీలక సూచనలు చేశారు.మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని దాటకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు.తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,తహశీల్దార్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.

## జిల్లాలో రాష్ట్ర డీజీపీ పర్యటన



**కామారెడ్డి, వుదయం ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి మంగళవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రలు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నర్సింహారెడ్డి, చైతన్యరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత జయంతి



**శంకరపట్నం, వుదయం ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకర పట్నం మండల సురేష్ లో పండగ వాతావరణంలో వాతావరణం అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారికంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆరేపల్లి ఓదెలు అధ్యక్షతన, అన్ని గ్రామాల్లో గల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచ్ ల ఆధర్యంలో, వివిధ గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహ వాళ్ళ వద్ద ఆయా గ్రామాల తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాతకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అన్నదాన వితరణ కార్యక్రమాన్ని మొలంగూర్ గ్రామంలో నిర్వహించారు. తాసిల్దార్ కే సురేఖ ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల మండల శాఖ అధ్యక్షులు, బసవయ్య, మహిపాల్, అనిల్, సమ్మయ్య, సర్పంచులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):**

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా వివరిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక హక్కులు, దిశానిర్దేశక సూత్రాలు, పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన ఆర్టికల్స్ గురించి సవివరంగా చర్చించారు. అలాగే డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. అనంతరం ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని అందరికీ పిలుపునిచ్చారు. అనంతరం కైలాస్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ ఎన్ వి గిరి, తహసీల్దార్ హిమబిందు, మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురాణ శ్రవణమే పంచ ఋణాల నుండి విముక్తి మార్గం

**కోరుట్ల (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణంలో గల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞంలో భాగంగా శ్రీ వరాహ మహాపురాణ సప్తాహం రెండవ రోజు కార్యక్రమం భక్తి ఆధ్యాత్మికతతో విశేషంగా సాగింది ఈ సందర్భంగా శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ ఒక గంభీరమైన సత్యాన్ని స్పష్టం చేశారు పురాణ కథలను శ్రద్ధగా వినడం ద్వారా మనిషి తన జీవితంలో ఉండే పంచ ఋణాలైన దైవ ఋణం పితృ ఋణం మనుష్య ఋణం భూత ఋణం ఋషి ఋణం నుండి విముక్తి పొందగలడని అన్నారు మనిషి జన్మించిన వెంటనే ఈ పంచ ఋణాలతో జీవితం ప్రారంభమవుతుందని వాటి పరిహారం కోసం ధర్మాచరణ సేవాభావం సత్సంగం ఎంతో అవసరమని ఆయన వివరించారు ముఖ్యంగా పురాణ శ్రవణం మనసును శుద్ధి చేసి ఈ ఋణాల నుంచి విముక్తి పొందే దారిని చూపుతుందని హృదయాన్ని హత్తుకునేలా చెప్పారు వరాహమూర్తి భూదేవికి ఉపదేశించిన ధర్మసూత్రాలు కేవలం ఆ కాలానికి మాత్రమే కాకుండా నేటి మన జీవన విధానానికి కూడా మార్గదర్శకమని ఆయన స్పష్టం చేశారు ధర్మాన్ని తెలుసుకోవడం మాత్రమే కాదు దాన్ని ఆచరించడం ద్వారానే జీవితం సార్థకమవుతుందని సందేశం అందించారు ఈ ప్రవచనం విన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయి తమ జీవితాన్ని ధర్మమార్గంలో నడిపించాలనే సంకల్పంతో వెళ్లడం ప్రత్యేకంగా కనిపించింది ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్ రోజారమణి దంపతులు పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ లత దంపతులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు అలాగే సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ మాధురి దంపతులు




కోశాధికారి రేగుంట రాజారాం విజయ దంపతులు గురువందనం తో కార్యక్రమాన్ని ప్రారంభించారు వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పడిగెల పవన్ కుమార్ నిర్వాహకులు పిన్నంశెట్టి భానుమూర్తి బోగ శ్రీధర్ వనపర్తి చంద్రమోహన్ దొంతుల సుందర వరదరాజన్ వొటారి చిన్నరాజన్న రుద్ర సుధాకర్ శక్కరి అశోక్ గుండేటి బృగుమహర్షి కోటగిరి నారాయణ ఎనుగందుల శ్రీనివాస్ ఎనుగందుల రాజేంద్రప్రసాద్ మేడి లక్ష్మీకాంత్ కమటాల భాస్కర్ తదితరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారుఈ జ్ఞానయజ్ఞం ద్వారా భక్తులలో ధర్మ చైతన్యం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వచ్చే ఆదివారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి కొనసాగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పురాణ శ్రవణం ద్వారా పుణ్యం పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):**

అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడింది. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

**రహదారి భద్రతా ప్రతిజ్ఞ:-**
నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియ జేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

## ఆదర్శనీయుడు అంబేద్కర్

**లక్షెట్టిపేట్, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):**

దేశ ప్రజలందరికి అంబేద్కర్ ఆదర్శనీయుడని తహసిల్దార్ దిలీప్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, మార్గదర్శకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివన్నారు. భారత దేశ భవిష్యత్ ను ముందే ఊహించి రాజ్యాంగాన్ని అత్యంత జాగ్రత్తగా రూపొందించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీ టీ శ్రావణి, ఆర్ ఐ సునీత, జీ పీ ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.



### మండల స్థాయి సమావేశాలపై
## అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 16న నిర్వహించబడనున్న మండల స్థాయి సమావేశాల సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విక్టర్, సీఈవో జడ్పీ చందర్, సీపీవో రఘునందన్ లతో మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తగు సూచనలు చేస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తగు చర్యలు తీసుకొని సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్య కార్య నిర్వహణ అధికారి సమావేశాల నిర్వహణను పర్యవేక్షించి, తదుపరి నివేదికలను సేకరించి జిల్లా స్థాయి నివేదికను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులను ఈ సమావేశాల నిర్వహణకు నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## గద్వాల మున్సిపాలిటీ టూ గోవా... ప్రజల దుస్థితి ఎవరికి కనిపించదు?




**గద్వాల (వుదయం ప్రతినిధి)**

గద్వాల పట్టణంలో నీటి ఎద్దడి రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నా, మున్సిపాలిటీ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకవైపు ప్రజలు తాగు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడు తూ ఇబ్బందులు పడుతుండగా మరోవైపు మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సిబ్బంది గోవా యాత్రల లో మునిగిపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి పట్టణంలోని అనేక వార్డుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకోవడం తప్ప మరో మార్గం లేక ప్రజలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజా సమస్యల ను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న మున్సిపల్ నాయకులు, కొంతమంది సిబ్బంది గోవా విహార యాత్రలకు వెళ్లినట్లు సమాచారం. దాదాపు పది మంది వరకు అక్కడ సముద్రతీరాల్లో గడుపుతున్నారనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది. ప్రజా సమస్యలు పక్కనబెట్టి విహార యాత్రలకే ప్రాధాన్యం ఇస్తే పాలన ఎలా సాగుతుంది? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మా సమస్యల కోసం ఎన్నుకున్న వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాకు న్యాయం ఎక్కడ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి, నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారిస్తారా?లేక విమర్శల మధ్యే ఈ వ్యవహారం కొనసాగుతుందా?గద్వాల ప్రజలు సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**నారాయణపేట (వుదయం ప్రతినిధి)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నారాయణపేట పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు, ఆర్టీవో మెగా గాంధీ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు అరైవ్ ఆ లైవ్ కార్యక్రమం భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీఓ మేఘా గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య లు కలిసి జిల్లా కేంద్రంలోని ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్ను గుర్తించి, అక్కడ రోడ్డు ప్రమాదాలు తగ్గించే దిశగా పలు చర్యలు చేపట్టారు. అలాగే రాత్రి సమయంలో హై బీమ్ వినియోగాన్ని తగ్గించాలని, గ్రామీణ ప్రాంతాలలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అరైవ్ అలైవ్ కార్యక్రమం లక్ష్యం ప్రమాద రహిత సమాజం నిర్మాణమని తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించగలమని చెప్పారు.

## ఘనంగా గ్రంథాలయ ప్రారంభోత్సవం

**నారాయణఖేడ్ (వుదయం)**

గ్రంథాలయాలతో విద్యార్థి విద్యార్థులకు విద్య బోధనకు ఎంగానో ఉపయోగపడుతుంది.ఖేడ్ మున్సిపల్ చైర్మెన్, ఖేడ్ సబ్ కలెక్టర్ నారాయణఖేడ్ మండలం చట్టాకే గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో మహాత్మ జ్యోతి సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ ఉమా హారతి,మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్ పాల్గొని



రెబ్బెన కట్ చేశారు. వీరికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం ఘనంగా స్వాగతించారు. సంయుక్తంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో లైబ్రరీలను ఏర్పాటు చేయడం వల్ల పిల్లలకు చదువు మీద ఆసక్తి పెరిగి వరి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందన్నారు.

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్

**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు..



## నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ



**హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం**

**ఖమ్మం వుదయం ప్రతినిధి ఏప్రిల్ 14**

కల్లూరు : భక్తిశ్రద్ధలు... ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించి పోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది. కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన...ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. శుభం భూయాత్‌రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ..కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి



**మునిపంపుల (మధిర) ,ఏప్రిల్14(వుదయం):**

మునిపంపుల (మధిర) తుమ్మ బావి గూడెంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది . దళిత నాయకులు అప్పం సురేందర్ మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన ప్రజల గురించి రాజ్యాంగం హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందించడం జరిగింది. కులం మతం లేని నూతన సమాజాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ లక్ష్యం. ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయలేదు అందులో ఒక సభ్యుడు మాత్రమేనని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారు.. ఉన్న జీవితాన్ని భారతదేశ ప్రజల గురించి త్యాగం చేసిన గొప్ప మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. యువత ఉన్నతమైన చదువులు చదివి ఈ దేశంలోని అస్పృశ్యతను కులాన్ని రూపుమాపాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మన వార్డు మెంబర్ కట్ల.అశోక్ కుమార్.పా విరాలనరసింహా.బంగ్లప్రవీణ్.సాకీరు వెంకన్న.యాదయ్య.శీను.మురళీ. విజయ.విజయ్ భాగ్యమ్మ విజయ .యాదమ్మ(గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి



**దమ్మపేట ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):**

దమ్మపేట కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళి మోహన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ సమానత్వం కోసం, అంటరాని తనం రూపు మాపటం కోసం వారు చేసిన చట్టాలు గురించి, వారి ఔన్నత్యాన్ని ప్రతీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి శ్యామ్ సుధాకర్ , సెక్రటరీ తుమ్మ రాంబాబు , సీనియర్ లాయర్ ఆడమ్స్ , కోశాధికారి తామా.బాలరాజు , మరియు దమ్మపేట న్యాయవాదులైన కాలం.సంధ్యా రాణి , సంజయ్ , ఉదయ్ కుమార్, అప్పారావు , భవానీ కృష్ణ , దర్గావలి , అరుణ కుమారి , శ్వేత మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దయతో నే దళిత ,గిరిజనులకు ఉద్యోగాలు



**ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు తెల్లం రామారావు**

**దమ్మపేట, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి ):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం రోజు మందలపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది జై భీమ్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాయటం వలన దళిత గిరిజన బిడ్డలకు ఉద్యోగాలు ఉపాధి లభించిందని అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజా చిన్న బాబు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు కారం రాందాస్, పాయం పవన్ కుమార్ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండల నాయకులు సనప రాజేష్, వెల్కమ్ రాము ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కొర్సా వీదరాజు,పెనుబల్లి రమేష్ వాడే వీరస్వామి పాల్గొన్నారు.

## ఎంపీడీవోపై పంచాయతీ కార్యదర్శుల ఫిర్యాదు

**నల్గొండ,ఏప్రిల్14(వుదయం):**

శాలిగౌరారం మండల ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తమను వేధిస్తున్నారని ఆరోపిస్తూ పంచాయతీ కార్యదర్శులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో తీరుతో మానసిక వేదనకు గురవుతున్నామని, వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల ఆరోపణల ప్రకారం, మండల పరిధిలో జరిగే ప్రతి పనికీ ఒక రేటు నిర్ణయించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. డబ్బులు ఇవ్వనట్లయితే జీతాలు నిలిపివేస్తానని, సస్పెండ్ చేస్తానని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో తన కార్యాలయానికి ఎయిర్ కూలర్ కూడా బలవంతంగా కొనిపించారని కార్యదర్శులు ఆరోపించారు. అధికారిక పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లినప్పుడు గంటల తరబడి బయట నిలబెట్టించి మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## ఆర్టిజన్ కార్మికుల 7వ రోజు సమ్మె




**సత్తుపల్లి ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):**

సత్తుపల్లి టీవీఏఈ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 7వ రోజు నిరవధిక సమ్మెకు మద్దతుగా జేఏసీ రాష్ట్ర కన్వినర్ సాయిలు పాలుగొన్నారు.ఆర్టి యుఎన్ మ్యాన్ .పీస్ రేట్ కార్మికులు తమ విధులు బహిష్కరించి సత్తుపల్లి డివిజన్ ఆఫీస్ ముందు టెంటు వేసుకొని తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ చైర్మన్ శ్రీ గుగులోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో రెండు రకాల సర్వీసు రూల్స్ ను అమలు పరుస్తూ మా ఆర్టిజన్ కార్మికులకు బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ రూల్స్ ను ఆర్టిజన్ కార్మికులపై అమలుపరిచి తీరని అన్యాయం చేసినారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ను మరియు గృహ ఉపకారాలకు, పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ను సరఫరా చేసే మా శ్రమను దోపిడీకి గురి చేస్తున్నారు. యాజమాన్యం మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మా టీవీఏఈ జేఏసీ కమిటీ కోరిందని .

**మా డిమాండ్ :-**

1 ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలి.

2. యుఎన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజంగా గుర్తించాలి.

3. పీస్ రేట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

4. ఆర్టిజన్ కార్మికుల విద్యార్థంగా కన్వర్షన్ చేయాలి

5. 2026 పిఆర్సి ని అమలు చేయాలి.

ఈ కార్యక్రమంలో రాందాస్ నాయక్. నాగేశ్వరావు. శ్రీను. నర్సింహా రావు. కనకదుర్గ. చంద్రకళ ఆర్టిజన్ కార్మికులు మరియు యుఎన్ మ్యాన్ కార్మికులు పీస్ రేట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం,ఏప్రిల్ 14(వుదయం):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఖమ్మం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) లో వైభవంగా నిర్వహించబడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదేశానుసారం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. నేడు తెలంగాణ భవన్ లో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. దళితులు, గిరిజనులు,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడ్డ శ్రమ వెలకట్టలేనిది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రాధాన్యత ఎంతో ఉంది," అని పేర్కొన్నారు. కుల వివక్ష లేని సమాజం కోసం అంబేద్కర్ గారు కలలు కన్నారని, ఆ దిశగా బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "శిక్షించు, పోరాడు, సంఘటించు" అనే అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. దళిత బంధు వంటి విప్లవాత్మక పథకాల ద్వారా అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తున్న ఘనత మన పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా లైబ్రరీ చైర్మన్ ఖమర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్ మరియు తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహావిష్కరణ మహోత్సవం

**- అట్టహాసంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ**

**- ముఖ్య అతిథులుగా హాజరైన జే.బి రాజు, గొంగిడి సునీత, గోవింద్ నరేష్**

**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్( వుదయం జిల్లా ప్రతినిధి) :**



మోటకొండూరు మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే.బి రాజు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, అలాగే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చరిత్రలో చెరిగిపోనిది అని కొనియాడారు. . విగ్రహాల ఏర్పాటుకు పట్నం రాయగిరి కుటుంబ సభ్యుల ఉదారతను అతిథులు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి సంజీవ, పట్నం రాయగిరి రితీష్, రఘు రాజు, హసిత్, అంబేద్కర్ విగ్రహ దాతలు పట్నం రాయగిరి రామచంద ర్, అంజయ్య, వీరస్వామి, యాదగిరి, నగేష్, శంకర్ సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామంలో మహనీయుల స్మృతిని చాటినందుకు గ్రామస్తులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ సుదగాని మల్లేష్ గౌడ్, సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్, దూదిపాల రవీందర్ రెడ్డి, సుదగాని జయరాములు, అరవింద్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు సోమశేఖర్, నిమ్స్ ఆసుపత్రి సుశీల కుమారి, రాయగిరి జ్ఞానేశ్వర్, మంద శంకర్, జిల్లా నాయకులు నల్ల చంద్ర స్వామి, జిల్లా కార్యదర్శి గోసంగి పరమేష్, జిల్లా నాయకులు బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆడేపు శ్రీనివాస్, కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు, కడిగళ్ళ నరసింహులు, గోసంగి పరమేష్, బోట్ల చిన్న రాములు, వెల్మజాల యాదయ్య, మందుల కిష్టయ్య బోట్ల నగేష్, నిమ్మల నవీన్, కమిటీ సభ్యులు, అన్ని కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఎపురి యాకన్న, సురేష్ కళా బృందం వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ గార్ల జీవిత చరిత్రను, వారు చేసిన పోరాటాలను తమ పాటల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. విగ్రహాల ఆవిష్కరణ సమయంలో ప్రజలు, యువకులు "జై భీమ్" నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు.

## ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




**మణుగూరు ,ఏప్రిల్14 (వుదయం ప్రతినిధి):**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మణుగూరు పట్టణంలో ఘన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం తొలిపూట నుంచే పట్టణం మొత్తం అంబేద్కర్ జయంతి సందడితో కళకళలాడింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి నాయకులు, ప్రజలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీని మణుగూరు డిఎస్పి రవీంద్రరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని అలంకరించి ముందుకు తీసుకెళ్లిన ర్యాలీ పట్టణంలోని ముఖ్య వీధుల గుండా సాగింది. ర్యాలీలో పాల్గొన్న యువత, విద్యార్థులు, మహిళలు అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు డప్పుల మేళాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ర్యాలీకి మరింత ఉత్సాహాన్ని చేకూర్చాయి.ఈ సందర్భంగా డిఎస్పి రవీంద్రరెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆయన సిద్ధాంతాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. మణుగూరు పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అతి ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడి ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించేలా సాగాయి.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**చండూరు, ఏప్రిల్ 14,(వుదయం):**



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓయూ జాక్ నాయకులు సరిపల్లి మురళి, శ్రావ్య ఆశీస్సులతో డివిజన్ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాటసారుల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ, త్రాగు నీటితో ఒకరోజు పాటు చలివేంద్రం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాశమల్ల అనిల్ కుమార్, ఆకారపు యేసు, నల్లగంటి రమేష్, మేకల సాగర్ రెడ్డి, అన్నేపర్తి యాదగిరి, నారపాక అంజి, కురుపాటి శంకర్, బుషిపాక శంకర్, ఇరిగి చరణ్, ఇరిగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం 14 ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):**



భద్రాచలం పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మంగళవారం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తన కార్యాలయంలో అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించబడుతున్న ఈ వారోత్సవాల ఉద్దేశ్యం ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం మరియు అప్రమత్తతను కల్పించడం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా చిన్న అజాగ్రత్త కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గడ్డివాములు, పొలాల్లో నిల్వ ఉంచే పొడి గడ్డి, తాటాకు ఇళ్లు వంటి చోట్ల అగ్ని ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. పట్టణాల్లో హోటళ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, వాణిజ్య సముదాయాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు, గ్యాస్ లీకేజీలు వంటి కారణాలతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రజలు గ్యాస్ సిలిండర్ల వినియోగంలో జాగ్రత్తలు పాటించడం, విద్యుత్ వైర్లను సరిగా నిర్వహించడం, అవసరం లేని సమయంలో విద్యుత్ ఉపకరణాలను ఆఫ్ చేయడం వంటి సాధారణ చర్యల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలను అగ్నితో ఆడనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, పొగత్రాగేవారు సిగరెట్ ముక్కలను నిర్లక్ష్యంగావేయకుండాఅప్రమత్తం గా ఉండాలని హెచ్చరించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడిన ఆయన, వారి సేవలు సమాజానికి అమూల్యమని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో అగ్నిమాపక శాఖను వెంటనే సంప్రదించాలని, ఆలస్యం చేయకుండా సమాచారం అందిస్తే నష్టం తగ్గించవచ్చని తెలిపారు. అగ్నిమాపక శాఖఅధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ప్రజలందరూ ఈ వారోత్సవాల్లో చురుకుగా పాల్గొని అగ్ని ప్రమాదాలపై పూర్తి స్థాయి అవగాహన పొందాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ ఎండి. సాధిక్‌తో పాటు అగ్నిమాపక సిబ్బంది రమేష్, కుమార్, వెంకట్రామి రెడ్డి, హరీష్, ప్రకాష్, పాల్గొన్నారు.

## ఘనంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**భద్రాచలం 14 ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):**



భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని భద్రాచలంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో డా. అంబేద్కర్ పాత్ర అపారమని, భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి రంగాల్లో ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు లభించాయని తెలిపారు. అంబేద్కర్ ప్రతిపాదించిన ఒక వ్యక్తి – ఒక ఓటు అనే ప్రజాస్వామ్య సూత్రం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వేసిందని అన్నారు. కుల, మత, వర్ణ భేదాలకు అతీతంగా సమానత్వం, సోదరభావం నెలకొల్పడంలో ఆయన చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన నిరంతరం కృషి చేసి వారికి విద్య, ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెచ్చిన మహానుభావుడని గుర్తుచేశారు. ప్రస్తుత తరానికి అంబేద్కర్ ఆలోచనలు ఎంతో అవసరమని, యువత ఆయన జీవితం, సిద్ధాంతాల నుంచి స్ఫూర్తి పొందాలని సబ్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా భద్రాచలం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థల్లో కూడా డా. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాలల్లో విద్యార్థులకు అంబేద్కర్ జీవితం, సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు కూడా చేపట్టారు. వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ, విద్య ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించబడటం విశేషం. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.

## ఘనంగా డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యం బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు**

**బూర్గంపాడు, ఏప్రిల్ 14 (వుదయం) ప్రతినిధి :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు బూర్గంపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ తోకల మోహన్ రావు అధ్యక్షత వహించగా, గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ సందర్భంగా బూర్గంపాడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించాలంటే విద్య మాత్రమే శాశ్వత పరిష్కారం అని స్పష్టం చేశారు. డాక్టర్ అంబేద్కర్ అనేక అవమానాలు, కష్టాలు ఎదుర్కొని, తన సంకల్పంతో దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకాలని తెలిపారు. "బోధించు… సమీకరించు పోరాడు…" అనే అంబేద్కర్ నినాదం సమాజంలో ఐక్యతను పెంపొందించిందని, ప్రత్యేకంగా దళిత సమాజానికి ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తొలుత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలను పంచిపెట్టారు. ఆపై నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తి, గౌరవం, ఉత్సాహంతో నిండిన వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ కేసుపాక సీతారామరాజు, విద్యుత్ శాఖ ఉద్యోగి కేసుపాక పుల్లయ్య, సీనియర్ కానిస్టేబుల్ కేసుపాక ప్రసాద్ రావు, గ్రామీణ వైద్యుడు కేసుపాక మహేష్, ఏబీఆర్ యూత్ ఆర్గనైజర్స్ తోకల రవిప్రసాద్, కేసుపాక రాజేష్, అలవాల దుర్గాప్రసాద్, తోకల నాగరాజు, రాము, సారయ్య, వినయ్, పవన్, సతీష్‌కుమార్, మాగంటి రాము, మాగంటి కార్తీక్, ఆకాష్, కేసుపాక రఘు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కొందరివాడు.. కాదు అందరివాడు

**సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, ఎస్సై అశోక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సురపంగా శ్రీనివాస్**

**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం జిల్లా ప్రతినిధి :**



భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడని సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, ఎస్సై అశోక్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సురపంగా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు... అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని, ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగం ఉండాలని అన్నారు. ఇవాళ భారతదేశం ప్రజాస్వామ్యంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం యొక్క స్ఫూర్తి వల్లనే సాధ్యమైందన్నారు. అనంతరం రోడ్డు భద్రతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ఎస్సై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరు యాదగిరి, ఉప సర్పంచ్ వంగాల నిఖిత, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, కొంతం మోహన్ రెడ్డి, బొట్ల యాదగిరి, బోట్ల నరసింహ, కొల్లూరు మొగులయ్య, వంగపల్లి ఉప్పలయ్య, వంగపల్లి మహేందర్, బొట్ల శ్రీనివాస్, బోట్ల నరేష్, పాండు, వంగపల్లి అజయ్, వంగపల్లి శ్రీకాంత్, జహంగీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్క్ ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ ప్రారంభం

**విద్యా మూలాలను సమాజంలోకి పంపించాలనే ఉద్దేశమే ఆస్క్ లక్ష్యం :ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ఆస్క్ అధ్యక్షులు బల్గూరి స్నేహ దుర్గయ్య**

**కోదాడ, ఏప్రిల్ 14(వుదయం):**



విద్యా మూలాలను సమాజంలోకి పంపించాలనే ఉద్దేశమే ఆస్క్ లక్ష్యం అని ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్ ) ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ సెంటర్ ప్రారంభం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణంలో మంగళవారం ఆస్క్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, షేకు శ్రీనివాసరావు పాల్గొన్నారు. కోచింగ్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బల్గూరి స్నేహ దుర్గయ్య.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ ఆస్క్ ఇన్స్టిట్యూట్ ని గత 15 సంవత్సరాలుగా నిర్విర్యము లేకుండా ఉచిత కోచింగ్ సెంటర్ నడవడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను ఉపయోగించుకొని మంచి ర్యాంకులు సాధించి కళాశాలలో సీటు సంపాదించుకోవాలని కోరారు. అనంతరం ఆస్క్ అధ్యక్షురాలు స్నేహ దుర్గయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఆస్క్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్గూరి దుర్గయ్య, మాతంగి ప్రభాకర్ రావు, యలమర్తి శౌరి, పులి వెంకటేశ్వర్లు, బొద్దు .హుస్సేన్, కాసాని శ్రీనివాస్ గౌడ్, కుదుముల స్వామి దాసు,శ్రీనివాస్ రెడ్డి, నందిపాటి .సైదులు, అమరబోయిన వెంకటరత్నం, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం, గంధం బుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్, మాతంగి సురేష్, కనుకు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ గురజాల క్లస్టర్ ఇంచార్జ్ మోటూరి రవి.**



**నర్సంపేట ఏప్రిల్ 14(వుదయంప్రతినిధి ):** నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ఆరబోసిన మక్కల కల్లాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి మాట్లాడుతూ, గతంలో మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ప్రభుత్వ హయాంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో గురిజాలలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం ఎక్కువ మంది రైతులు మక్కలు సాగు చేస్తున్నప్పటికీ, కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గురిజాల సొసైటీ పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింగం, మాజీ ఎంపీటీసీలు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, మండల నాయకులు బండారి చిన్న వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, మండల నాయకులు సంగం మహేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు పత్రి కుమారస్వామి, కొమ్మ రవి, కొక్కు రామరాజు, పత్రి అశోక్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నామాల సోమయ్య, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు ద్యాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎడ రమేష్, యశోద నర్సింగం, ఆకుల అశోక్, పోశాల బిక్షపతి, యశోద హరీష్, గర్నెపెల్లి వెంకటేశ్వర్లు, మర్ధ కుమారస్వామి, పెద్దారపు కుమారస్వామి, పెద్దారపు వీరస్వామి, కుమ్మరి కుంట్ల చంద్రమౌళి, ఆరేపల్లి రాజు, సిరపురపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి**



**నల్లబెల్లి, ఏప్రిల్ 14(వుదయం):** మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, కదురు కట్టయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి రఘుపతిరావు, జిల్లా మునీందర్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తియాత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తిని మహేష్, జంగిలి మోహన్, వెంగళ దాసు రమేష్, వల్లే పైడి మధు సర్పంచులు భూక్య భాస్కర్, సిద్ధ సంతోష్, పోషాలు, రమణ మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్రెడ్డి, కొమురెల్లి, ఎరుకలి రవీందర్, వి.ఎఫ్.జి చైర్మన్ శ్రీనివాస్, అఖిల్, పోగుల కుమారస్వామి, వైనాల పవన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందిగామలో అంబేద్కర్ జయంతి



**రోడ్డు భద్రతపై గ్రామస్తుల ప్రతిజ్ఞ**

**నల్లబెల్లి, ఏప్రిల్ 14(వుదయం):** మండల పరిధిలోని నందిగామ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ భూక్య భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక'లో భాగంగా రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నిత్యం పెరుగుతున్న వాహన ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రైవింగ్ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ సూచించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన వారందరితో రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వద్ది రాజు. కారోబార్ డీ రాజు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు చేసిన కృషి మరువలేనిది



**శాయంపేట,14 (వుదయం ప్రతినిధి):** అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప మహనుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి అన్నారు. ఈరోజు ఆయన 135వ జయంతి ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి గారు మాట్లాడుతూ దేశంలోని పౌరులందరికీ భారత రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించిన గొప్పతత్వవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అన్నారు . రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా రిజర్వేషన్ల అమలు ప్రక్రియ గాని, పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాజ్యాంగ విలువలను పెంపొందించే విధంగా కృషి చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో వివక్ష రహిత సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహా దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే భారత దేశ పౌరుడు విశ్వ నరుడిగా ఎదిగేందుకు దోహదపడేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని గుర్తు చేశారు. అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి దుబాసి కృష్ణమూర్తి పత్తిపాక సర్పంచ్ గజ్జి ఐలయ్య నిమ్మల రమేష్ డిటి రెడ్డి మారేపల్లి కట్టయ్య సాంబయ్య శంకరాచారి వీరన్న దామర కొండ కొమురయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**ఖానాపురం, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జలిగం బిక్షపతి యాదవ్ కుమారుని వ్యవహా రిసెప్షన్కు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు జలిగం రాజ్ కుమార్ శ్వేత దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కుమారస్వామి, నాయకులు కాస ప్రవీణ్ కుమార్, వెన్ను సమ్మయ్య, ఎస్కే మౌలానా, తోట రవి, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన బి.ఆర్ అంబేద్కర్

**మహబుబాబాద్ గార్ల ఏప్రిల్ 14(వుదయం):-** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు, ఐద్వా, తదితర సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మంగళవారం నెహ్రూ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో నాయకులు వంగూరి. వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, పాల్గొన్నారు.

## కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**తహసిల్దార్ నంగునూరి రమేష్**

**ఖానాపురం, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** కుల వివక్షలేని సమాజాన్ని నిర్మించిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తహసిల్దార్ నంగులూరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సమక్షంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరంఎంపీడీవో కార్యాలయంలొ ఇన్చార్జ్ ఎంపీడీవోసునీల్ కుమార్ రాజ్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పిహెచ్ రఘుపతి, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం రమాదేవి, కాంగ్రెస్పార్టీఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ధర్మారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాద్రాజు వెంకన్న, మంగళవారిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వర్ రావు, కొత్తూరు గ్రామంలోని నూతనంగా ఆవిష్కరించిన అంబేద్కర్ విగ్రహాన్ని వద్ద సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్. మండల కేంద్రంలోనిగ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాసరి రమేష్, తోపాటు ఆయా గ్రామాలపంచాయతీ కార్యాలయలలో సర్పంచ్లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఐ చెనుమల్ల స్వామి, జూనియర్ అసిస్టెంట్ రమేష్, జిపిఓలు పుట్టపాక రమేష్, అల్లెఅనిల్, బిఎల్వో బరిగల ఉమారాణి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు విద్యే మార్గం

**- ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బి. చంద్రమౌళి**

**- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**కాజీపేట, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) :** సామాజిక అసమానతలను రూపుమాపే శక్తివంతమైన ఆయుధం విద్యే నని హన్మకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బి. చంద్రమౌళి అన్నారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ, అపార మేధస్సుతో ఉన్నత విద్యనభ్యసించి, భారత రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్‌గా సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు.

చదువుకోవాలి, పోరాడాలి, వ్యవస్థీకరించాలి" అనే అంబేద్కర్ పిలుపును ప్రతి విద్యార్థిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రక్షణ, స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక హక్కుల ద్వారా అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని శ్లాఘించారు. సామాజిక సంస్కరణ, భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఈ. కవిత, రామా రత్నమాల, డాక్టర్ వి. మమత, వివిధ విభాగాల అధిపతులు ఎస్. మధు, డా. రామ కృష్ణారెడ్డి, డా. శ్రీనివాస్, డా. సునీత, డా. రేణుక, డా. పద్మ, డా. సామ్యూల్ ప్రవీణ్, పి.డి. సుజాత, డా. మాధవి, అధ్యాపకులు డా. ఆర్. లక్ష్మీకాంతం, డా. బి. సునీత, డా. సుభాషిణి, జ్యోతిర్మయి, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు అంజలి ఘటించారు.

## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**భూపాలపల్లి ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోడా. బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేటీపీ పి జెన్కో నుండి భూపాలపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు 10 కిలోమీటర్లు బైక్ ర్యాలీ చేయడం జరిగింది . కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలు అందరు ఏకమై భవిష్యత్తులో బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలన్నారు. అంబేద్కర్ కలలను సహకారం చేయాలని భూపాలపల్లి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ 90 శాతం ప్రజల రాజ్యంలో సంపదలో భూమిలో వాటా సాధించుకోవాలన్నారు, తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ గారు సమాజాన్ని చైతన్య పరుస్తూ ఆయా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా యువజన సమాజాన్ని దళిత సమాజాన్ని ఇప్పుడు బీసీ ఎస్సీ ఎస్టీ సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలందరికీ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాదండి దేవేందర్ కొండపర్తి ఇస్తారి కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ చిట్యాల శ్రీనివాస్ పుల్ల అశోక్ కోర్లాళ్ల శ్యాం పంగ మహేష్ చిర్ర శ్రీకాంత్ నద్దునూరి రాజ్ కుమార్ మట్టెవాడ కుమార్ పర్లపెల్లి వంశీ చిలుముల కృష్ణ పుల్ల అనిల్ దాసారపు భాస్కర్ కనకం మల్లయ్య రేణుకుంట్ల మహేష్ శీలపాక హరీష్ మందపల్లి హరీష్ మంతెన రాజబాబు బెజ్జాల రాజశేఖర్ బోడెపాక సంజీవ్ లు పాల్గొన్నారు.

# భీమారం జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**- మహోన్నత వ్యక్తి విగ్రహ ఆవిష్కరణ చేయడం నా అదృష్టం**

**- కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు**



**హసన్ పర్తి, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత నిర్మాణ ప్రదాత డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని 55వ డివిజన్ భీమారం జంక్షన్ లో డివిజన్ కార్పొరేటర్ రజిత వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో (తన స్వంత ఖర్చులతో) కుల మతాలకు, పార్టీ లకు అతీతంగా భీమారం మాదిగ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం చేసి నవభారతాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా, గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో మజ్జిగ ప్యాకెట్ లను, పులిహోర ప్యాకెట్లను, పండ్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంగాల కోటేశ్వర్, పెండ్యాల వీనస్, సంగాల పరమేష్, కల్పాల ప్రవీణ్, సంగాల కిషన్, రేణుకుంట్ల సురేష్, గాజుల గోవర్ధన్, సంగాల అశోక్, సంగాల రవి, సంగాల రాజమౌళి, కొండపలకల భాస్కర్, చేరుకురి నోయల్, సంగాల పాలు, సంగాల కరుణాకర్, సంగాల రాజేష్, సంగాల క్రాంతికుమార్, సంగాల రమేష్, సంగాల ప్రసాద్, గ్రామస్తులు, బురా సారంగపాణి, ముచ్చ వెంకటస్వామి, రాయకంటి సురేష్, ఆకుల కుమార్, చింతల లక్ష్మణ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు కావాటి సంపత్, పలుసంఘాల పెద్దలు చింతల రమేష్, గుంజె సెర్వేష్ ,రామ కృష్ణ, మెరుగు రాజు, త్యాగరాజు, జక్కుల విజయ్ కుమార్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**మహాదేవపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గ్రామాలలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నాయకులు అంబేద్కర్ వాదులు ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు

దానిలో భాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లింగాల రామయ్య ఆధ్వర్యంలో పలు సంఘాల నాయకులు పలు పార్టీల నాయకులు ప్రజలు పాల్గొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలు నిర్వహించారు ఎడపల్లి గ్రామంలో సర్పంచ్ మోతే నీలా రాణి సాంబయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మద్దులపల్లి సర్పంచ్ మేకల శంకరమ్మ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బెగ్లూర్ గ్రామంలో సర్పంచ్ ఆకుల రజయ్య ఉపసర్పంచ్ సదానందం చారి ఆధ్వర్యంలో సి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కుదురుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ దొడ్ల అశోక్, నాయకుడు కోట సమ్మయ్య తోపాటు నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో పలువురు మాట్లాడుతూ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.

సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓడేటి లచ్చిరెడ్డి, ఓడేటి రవీందర్ రెడ్డి, ముల్కల రమేష్ రెడ్డి, నల్లబాగ ధర్మయ్య బెల్లంపల్లి సురేష్, గోల్కొండ కిరణ్, చింతకుంట సదానందం, లచ్చిరెడ్డి, శ్రీజ, మనక్క, వెంకటేష్, తేజస్విని, శ్రావణి, సురేందర్, సునీత, రాకేష్, బానయ్య, దుర్గయ్య, శ్యాంసుందర్, శేఖర్ పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో అలరించిన 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం'

**గురువులకు ఘనంగా సన్మానం చేసిన విద్యార్థులు**



**కొత్తగూడ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి ):** కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గుండ్రపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఎంపీపీఎస్ ) ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఏళ్ల క్రితం ఇదే పాఠశాలలో చదువుకుని, ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులందరూ ఒకే వేదికపైకి వచ్చి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమం కేవలం కలుసుకోవడానికే పరిమితం కాకుండా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పట్ల కృతజ్ఞత చాటుకోవడానికి వేదికైంది. పాఠశాల ఉపాధ్యాయులు జాటోత్ జుమ్మాలాల్ మరియు బాదావత్ సరియాలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలతో వారిని గౌరవించి, తమ ఎదుగుదలలో ఉపాధ్యాయులు పోషించిన పాత్రను ఈ సందర్భంగా విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నర్సంపేట ఏప్రిల్ 14(వుదయంప్రతినిధి ):** తెలంగాణ జన సమితి డివిజన్ కార్యాలయంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజాస్వామ్య విలువలు, స్వాతంత్ర్య హక్కులను ప్రభుత్వం సమర్థంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి అరుణ, రామచంద్ర, బోనగాని రవీందర్, మహబూబ్ అలీ, సాయికుమార్, సాంబరాతి మల్లేశం, మహమ్మద్ సందాని, యాకూబ్ పాషా, బాబా యాకూబ్ అలీ పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి బోరు మోటర్ బహుకరణ



**మడత శ్రీనివాస్ అంజలి దంపతులు.**

**ఖానాపురం, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** మండలంలోని కొత్తూరు గ్రామంలోని హనుమాన్ దేవాలయంలోని బోరుకు గ్రామానికి చెందిన మడత శ్రీనివాస్ అంజలి దంపతులు సుమారు 30వేల రూపాయలతో నూతన బోరు మోటర్ ను స్టార్టరు పైపులను ఆలయ బాధ్యులకు గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ సమక్షంలో అందజేశారు, హనుమాన్ ఆలయ కమిటీ బాధ్యులు భక్తులు బోరు మోటర్ ను ఆలయానికి బహుకరించిన దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పులి స్రవంతి, ఉప సర్పంచ్ ఆరే సంపత్ కుమార్, వార్డు సభ్యులు జాటోత్ బాలు, మద్దూరి బాబు, గురుస్వాములు పోతరాజు సదానందం, నాలం రాజు, కారోబార్ కాసు యాకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్ లాల్, గ్రామస్తులు సంపూర్ణ, కళ్యాణి, వెంకటేష్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల ప్రమాదాల నివారణపై అవగాహన



**ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ.**

**ఎస్ఐ సిహెచ్ రఘుపతి**

**ఖానాపురం, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి):** వాహనదారులు రహదారులపై వాహనాలు నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి మండల ప్రజలకు వాహనదారులకు తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రోడ్డు ప్రమాదాల నివారణపై గ్రామసభ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ పాల్గొని మాట్లాడుతూ టూవీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని మద్యం తాగి వాహనం నడపకూడదని పోలీస్ శాఖ నియమందులు తప్పనిసరిగా ప్రతి వాహనదారుడు పాటించాలని ఎస్ఐ తెలిపారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పాలకవర్గం గ్రామస్తులతో కలిసి సర్పంచ్, ఎస్ఐ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాలతి, వార్డు సభ్యులు జానయ్య, రాంబాబు, వెంకటేష్, శోభారాణి, చంద్రకళ, మమత, యాకమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, నాయకులు రాజేశ్వర్ రావు, యాకయ్య, సీతారామరావు, గ్రామస్తులు సిబ్బంది సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా సంస్థ ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ ర్యాలీ



**నర్సంపేట ఏప్రిల్ 14(వుదయంప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణ కేంద్రం వరంగల్ రోడ్డు యందు అర్రైవ్ అలైవ్ నినాదంతో ఆర్టీసీ ఉద్యోగుల తో కలిసి ర్యాలీ నిర్వహించినారు.

ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పట్టణ సిఐ శ్రీనివాస్ లు, ఎస్ ఐ అరుణ్ లు విద్యార్థులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డిపో లో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఎస్సి ఎస్టీ నర్సంపేట డిపో ఉద్యోగుల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో డిపోలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ మహిళా స్వీపర్లకు చీరలు పంపిణీ చేసి కేక్ కటింగ్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఉద్యోగుల కు డిపో మేనేజర్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, డిపో అధికారులు, సూపర్ వైజర్లు, మెకానిన్, ఆఫీస్ సెక్యూరిటీ, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్, కమిషనర్ కాటం భాస్కర్.**

**నర్సంపేట ఏప్రిల్ 14(వుదయంప్రతినిధి ):** నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలును మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, కమిషనర్ కాటం భాస్కర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చైర్మన్ శ్రీ లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ అక్షర జ్ఞానమే సకల సమస్యలకు సమాధానం అని నమ్మి సమాజంలో జ్ఞాన వెలుగులు నింపడానికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ జీ అని అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి



జన్నారం, (వుదయం విలేఖరి)

అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పోనకల్ సర్పంచ్ జక్కు సుస్మ భూమేష్ కోరారు. మంగళవారం రోజున అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని ఆమె పోనకల్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాలా జలపతి,వార్డ్ సభ్యులు మోసిన్, రజాక్, ఈఓ రాహుల్ ఉన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన సర్పంచ్



జన్నారం, (వుదయం విలేఖరి) అగ్నిప్రమాద నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పోనకల్ సర్పంచ్ జక్కు సుస్మ భూమేష్ కోరారు. మంగళవారం రోజున ఆమె స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ,అగ్నిమాపక సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు,కరపత్రాలు,స్టిక్కర్లు ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ ఆ శాఖకు సంబంధించిన జెండాను సగం వరకు ఎగరవేశారు.1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబైలోని విక్టోరియా డాక్ యార్డ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో చనిపోయిన సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ అప్పల జలపతి,వార్డు సభ్యులు రజాక్, సంతోష్,ఈవో రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో అంబేద్కర్ జయంతి



జన్నారం, (వుదయం విలేకరి) జన్నారం పట్టణంలో అంబేద్కర్ జయంతిని అంబేద్కర్ మండల్ సంఘం అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ అని అందరికీ ఆదర్శప్రాయుడు, భారత రాజ్యాంగం రచించి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ఆయన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్,పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, సాయిని ప్రసాద్ నేత, అంబేద్కర్ అవార్డు గ్రహీత అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్,బీసీ కులాల పోరాట సంఘం రాష్ట్ర కన్వీనర్ కోడూరి చంద్రయ్య,అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు అక్కవత్తుల దేవయ్య,అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు దుమల్ల రమేష్,అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు దాముక కరుణాకర్,బీసీ కులాల పోరాట నాయకులు సుల్వ జనార్ధన్,అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రత్నం మాణిక్యం,అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు కొండూకూరి ప్రభుదాస్,అంబేద్కర్ సంఘం మండల నాయకులు దుమల్ల ప్రవీణ్,సామాజిక వేత్త ఉద్యమ కారుడు మామిడి విజయ్, బీసీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజపల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నిజాంసాగర్ (వుదయం ప్రతినిధి) నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం డా.బీ ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అనీస్ పటేల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ విద్యా హక్కు, సమాన అవకాశాలు కలగాలని ఆయన కలలు కనారని, ఆ ఆశయాలను సాధించడం మనందరి బాధ్యత అని ఆయన వివరించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. యువత చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరాలని, అంబేద్కర్ ఆలోచనలను జీవితంలో అమలు చేయాలని సూచించారు. గ్రామంలో ఐక్యత, సహకారం పెంపొందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనీస్ పటేల్, గ్రామ కార్యదర్శి భీమ్ రావు, నెల్లి కృష్ణమూర్తి, కంబాపురం సాయిలు, కారోబార్ సాయిలు,గాండ్ల రమేష్, పసుల రాములు, కరణం శ్రీనివాస్, లక్ష్మణ్ దాస్,సత్య గౌడ్, కమ్మరి రాములు, ఆయిటి రాజు, అబ్దుల్ జమీల్, కోయల్కర్ మౌలాజి, మేకల సంగమేశ్వర్, సిబ్బంది ఎండి.షాదుల్, చాకలి మల్లేష్, దళిత నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

కరీంనగర్ వుదయం (ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నేడు వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయం లో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడాలని సి.పి. గౌష్ ఆలం స్పష్టం చేశారు. ప్రతి పౌరుడికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు హక్కులు అందేలా చూడటం మన బాధ్యత అని అన్నారు. ప్రజా సేవకులు అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో, సామాజిక స్పృహతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ సరిలాల్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



నిజాంసాగర్, (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు నిజాంసాగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అన్ని సామాజిక వర్గాలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిన మహానుభావుడిగా డా. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడి జీవితానికి మార్గదర్శకం. ఆయన ఆశయాలు సమాజానికి శాశ్వత ప్రేరణగా నిలుస్తాయి అన్నారు. ఇంకా, జై భీమ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదు, అది జ్ఞానం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం మనం తీసుకోవాల్సిన ప్రతిజ్ఞ అని పేర్కొన్నారు. అంబేద్కర్ తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేసిన త్యాగమూర్తి అని కొనియాడుతూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అందరూ సంకల్పించుకోవాలని పిలుపునిచ్చారు. జై భీమ్ అంటే జ్ఞానం వర్ధిల్లాలి అనే సందేశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, జీపీవోలు సంగమేశ్వర్ రెడ్డి, శేఖర్, పాల్గొని "జై భీమ్" నినాదాలతో అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు.



## అదనపు కలెక్టర్‌గా ఆర్.ఎస్. చిత్రు

ఆదిలాబాద్: వుదయం

జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.ఎస్. చిత్రు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, రెవెన్యూ శాఖ పనుల పురోగతి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విధానాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి

రామకృష్ణాపూర్, (వుదయం ప్రతినిధి) భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించి, భావితరాలకు స్ఫూర్తిగా అంబేద్కర్ నిలిచారని క్యాతనపల్లి మునిసిపాలిటీ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత లు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ లు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో కలిసి సిహెచ్పి సమీపంలో , ఆదివారం సంత , ఏరియా ఆసుపత్రి లల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని,బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలనుకొనసాగించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ మారుతి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు యాకూబ్ అలీ, వొడ్నాల శ్రీనివాస్, బిఆర్ఎస్,సిపిఐ, కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యువకులు పాల్గొన్నారు.



## విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జు



జన్నారం, (వుదయం విలేకరి) జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు ఆవిష్కరించారు.అంబేద్కర్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం రోజున సాయంత్రం ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు.

## గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు



నాగిరెడ్డిపేట్,వుదయం

మండలంలోని గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ నాయకులు కొండ మీరాతాయి హాజరై అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించే దిశగా చూపిన జీవన మార్గమే భారత రాజ్యాంగానికి ప్రాతిపదిక అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆయన ఆలోచనలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేందర్, మాజీ ఎంపీటీసీ దేవిసింగ్, బాలయ్య, వార్డు సభ్యులు రాజు, ఓంకృష్ణ, సిద్ధిరాములు, విష్ణు,గోపాల్,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే మార్గం



ఆదిలాబాద్: వుదయం

అంబేద్కర్ ఆశయాలే సమాజ ప్రగతికి మార్గదర్శకమని రీజినల్ మేనేజర్ డి. విజయభాను పేర్కొన్నారు.ఆదిలాబాద్ ప్రయాణ ప్రాంగణంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రీజినల్ మేనేజర్ డి. విజయ భాను మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుంటూ ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని ఆమె అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంఏ బి. శ్రీహర్ష, ఆదిలాబాద్ డిపో మేనేజర్ జి. ప్రతిమారెడ్డి, ఎంఎఫ్ శ్రీకర్, ఆర్ఎం ఆఫీస్ ఎంఎఫ్ రాజేందర్, ఎస్సీ ఎస్టీ గౌరవ అధ్యక్షులు జైశ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## నూతన బోర్ వేయించిన సర్పంచ్



జన్నారం,ఏప్రిల్ 14(వుదయం విలేకరి)

గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ఉండడానికే నూతన బోర్ వేయించామని జన్నారం మండలంలోని లోతోర్రె గ్రామ సర్పంచ్ బోడ శంకర్ అన్నారు. మంగళవారం రోజున ఆ గ్రామంలో గల గోండుగూడా కాలనీలో నూతన బోర్ వేయించి దానికి బోరింగ్ ను అమర్చి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చేయడం కోసం నూతన బోర్ వేయించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

## మాగి గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నిజాంసాగర్ (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో మంగళవారం డా.బీ ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ విద్యా హక్కు, సమాన అవకాశాలు కలగాలని ఆయన కలలు కనారని, ఆ ఆశయాలను సాధించడం మనందరి బాధ్యత అని ఆమె వివరించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. యువత చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరాలని, అంబేద్కర్ ఆలోచనలను జీవితంలో అమలు చేయాలని సూచించారు. గ్రామంలో ఐక్యత, సహకారం పెంపొందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. ఉపసర్పంచ్ మేంగారం కవిత పండరి, రాజ్యం గంగారం, గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి, వార్డుల సభ్యులు, ఎర్ర కాశవ్వ ,ధ్యాన బోయిన సాయిలు, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు ఎర్ర సాయిలు, దళిత నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏళ్ల నిర్లక్ష్యానికి ముగింపు... గోపాల్‌పేట్ బస్టాండ్‌కు కొత్త రూపు

### రూ.40 లక్షలతో పునర్నిర్మాణం – ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి ఫలితం

నాగిరెడ్డిపేట్,వుదయం

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గోపాల్‌పేట్ బస్ స్టాండ్‌కు ఏళ్ల తరబడి కొనసాగిన నిర్లక్ష్యానికి ముగింపు పడింది. శిధిలావస్థలో ఉండి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన ఈ బస్ స్టాండ్‌ను రూ.40 లక్షల వ్యయంతో పునర్నిర్మించారు. ఇప్పటివరకు బస్ స్టాండ్ దయనీయ స్థితిలో ఉండటంతో, ప్రయాణికులు ఎండలో చెట్ల కింద నిలబడి, వర్షంలో తడుస్తూ బస్సుల కోసం వేచి ఉండాల్సి వచ్చేది. సమస్యపై పలుమార్లు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసహనం నెలకొంది.ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ స్వయంగా స్థలాన్ని పరిశీలించి, వెంటనే చర్యలు చేపట్టారు. రవాణా శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించి, ఆధునిక సదుపాయాలతో బస్ స్టాండ్‌ను పూర్తిగా పునర్నిర్మించారు.

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ప్రజలు చెట్ల కింద బస్సుల కోసం ఎదురుచూస్తున్న దృశ్యం నాకు బాధ కలిగించింది. అప్పుడే శాశ్వత పరిష్కారం తీసుకురావాలని నిర్ణయించుకున్నాను. ఇచ్చిన హామీని నెరవేర్చడం నా బాధ్యత" అని తెలిపారు.కొత్త బస్ స్టాండ్ ప్రారంభంతో గోపాల్‌పేట్ ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. నాగిరెడ్డిపేట్‌లో ₹20 లక్షల షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజనాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న 6 గదుల షాపింగ్ కాంప్లెక్స్‌కు ఎమ్మెల్యే మదన్ మోహన్ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వ్యాపారులకు వాణిజ్య సదుపాయాలు కల్పించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. నిర్మాణం పూర్తయిన తరువాత ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.అలాగే, కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను పంపిణీ చేశారు.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొనడంనాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్‌పేట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు తెలిపారు. సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన కృషిని కొనియాడారు.





## సహారా -ఫిక్స్ డిపాజిట్ డబ్బులను చెల్లించాలని బాధితుల ఆందోళన

మంచిర్యాల, మందమర్రి (వుదయం ప్రతినిధి)

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మందమర్రి మార్కెట్ లో ఉన్న సహారా కార్యాలయం ముందు సహారా ఇండియా సంస్థ లో మేము ఫిక్స్ డిపాజిట్ చేసిన డబ్బులను కాలపరిమితి దాటిపోయి 45 సంవత్సరాలు గడుస్తున్నా సహారా యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడానికి నిరసన గా బాధితులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ చేత బూని నిరసన వ్యక్తం చేశారు. సహారా ఇండియా లో మేము ఫిక్స్ డిపాజిట్ చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సహారా బాధితులు పేర్కొన్నారు. జిల్లా లోని ఎం ఎల్ ఏ లు , రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి , అదే విధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సహారా బాధితుల సమస్యనుపరిష్కరించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా బాధితులు విజ్ఞప్తి చేశారు. మేనేజర్ మా డబ్బులు మాకు వెంటనే ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు,సహారా ఇండియా బాధితుడు గజెల్లి వెంకటయ్య, సహారా



బాధితులు సిహెచ్ సంజీవ్ , డి రాజమౌళి , రామ్ నరేష్ బాబు , సి హెచ్ సంపత్ , ఎస్ మధు , దుర్గం మల్లేశ్వరి , భేరి రమాదేవి , పాల్గొన్నారు.